# డయాలసిస్ కోసం వెళితే హెచ్ఐవి

-మణుగూరులో దారుణ ఘటన.




**టీ మీడియా, సెప్టెంబర్ 6,మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో దారుణం చోటు చేసుకుంది. రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ చికిత్స తీసుకుంటున్న ఓ వృద్ధుడికి హెచ్ఐవి సోకడం కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేస్తుంది. మణుగూరు ఆసుపత్రి కి వెళ్లిన డయాలసిస్ రోగికి హెచ్ఐవి సోకింది. గత ఏడు నెలలుగా రోగి కి చికిత్సనందిస్తున్న సిబ్బంది, డయాలసిస్ కేంద్రం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తన తండ్రి హెచ్ఐవి సోకిందని రోగి బంధువులు ఆరోపిస్తున్నారు. మరోవైపు రోగి వేరే ఆసుపత్రికి వెళ్లాడని సిబ్బంది అంటున్నారు. తమ దగ్గరికి రాకముందు రోగి హైద్రాబాద్, వరంగల్ లో చికిత్స పొందడని మణుగూరు ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు అంటున్నారు. అయితే ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రోగి కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. డాక్టర్లు, సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు ఆస్పత్రికి చేరుకొని

మిగతా 2లో

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
10 ANNIVERSARY Celebration
www.tmedia.net.in
సంపుటి : 32
సంచిక : 32
పేజీలు : 3
ఆదివారం, సెప్టెంబర్ 07, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ





# గణపతి బప్పా మోరియా

## గణేషునికి ఘనంగా వీడ్కోలు

## -వైభవోపేతంగా శోభాయాత్ర

## -ప్రారంభించిన మంత్రి తుమ్మల

**టీ మీడియా, సెప్టెంబర్ 6, ఖమ్మం :** ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్రను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి గాంధీ చౌక్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూలి ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించాలని, 9 రోజుల పాటు భక్తితో నవరాత్రి ఉత్సవాలను చేశామని అన్నారు. గణేష్ శోభా యాత్ర వైభవంగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్, మేయర్, మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఖైరతాబాద్ మహా గణేష్ శోభా యాత్ర ముగిసి గంగమ్మ తల్లి ఒడ్డుకు చేరుకుందని, ప్రస్తుతం ఖమ్మం నగరంలో శోభాయాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. గణేష్ దయవల్ల రాష్ట్రంలో మంచి వర్షాలు పడి పంటలు బాగుండాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే శక్తి ఆ గణనాథుడు ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరారు.ఖమ్మం జిల్లా పరిపాలన రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేలా కలెక్టర్ నేతృత్వంలో నడపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరానికి మంచి కార్యక్రమాలు చేసిన కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి సూచించారు. గత సంవత్సరం మున్నేరు నదికి భారీ వరదలు వచ్చి ఖమ్మం ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, గణనాథుని దయవల్ల బాగా పని చేసి ప్రాణ నష్టం జరగకుండా, అన్ని సౌకర్యాలు కల్పించి పెద్ద ఎత్తున పునరావాస కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వినాయకుడి ఆశీర్వాదంతో నగరంలో ప్రారంభించిన కేబుల్ బ్రిడ్జి, రిటైనింగ్ వాల్, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అనేక అభివృద్ధి పనులు త్వరగా పూర్తి కావాలని మంత్రి ఆకాంక్షించారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపు కోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు, అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని

మిగతా 2లో



# గేమ్ చేంజర్‌గా దేవరపల్లి జాతీయ రహదారి

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు - గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను తనిఖీ

**టీ మీడియా, సెప్టెంబర్ 6,ఖమ్మం:**
ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు

మిగతా 3లో

# ఆదర్శ కమ్యూనిస్టు నర్రా రమేశ్

## -సంతాప సభలో తమ్మినేని

**టీ మీడియా, సెప్టెంబర్ 6, ఖమ్మం:**
ప్రపంచంలోనే కమ్యూనిస్టు ఉద్యమం, సిద్ధాంతాల బలం బలహీనపడిన పరిస్థితుల్లో ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది గొప్ప కమ్యూనిస్టు లక్షణం...అటువంటి లక్షణమున్న నాయకుడు నర్రా రమేశ్ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. పెట్టుబడిదారి సమాజానికి చివరి ఆశలు కొన్ని ఉన్నాయని తెలిపారు. మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమం చిగురించే రోజుల్లో రమేశ్ చనిపోవటం దురదృష్టకరమన్నారు. అనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందిన మాజీ కౌన్సిలర్, పార్టీ జిల్లా నాయకులు నర్రా రమేశ్ (58) సంతాప సభ పార్టీ జిల్లా కార్యాయలంలో జరిగింది. రమేశ్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన అనంతరం సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో తమ్మినేని మాట్లాడారు. కమ్యూనిస్టు, సోషలిస్టు వ్యతిరేకి, మతోన్మాది, అమెరికాకు వంగి వంగి దండం పెట్టిన ప్రధాని మోడీ ఇప్పుడు చైనా వెళ్లి





ఎర్రజెండాకు నమస్కరించే పరిస్థితులు వచ్చాయన్నారు. మనమంతా కలిసి అమెరికాను ఎదుర్కోవాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా ప్రధాని పుతిన్‌తో కలిసి ఫ్రంట్ ఏర్పాటుకు సిద్ధపడటమే కమ్యూనిస్టు ఉద్యమానికి మంచిరోజులు వచ్చాయనేందుకు నిదర్శనమన్నారు. జాతీయోద్యమం గురించి రమేష్ గొప్పగా పాఠం చెప్పేవాడని, జాతీయోద్యమం అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమని వివరించాడని గుర్తు చేశారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు దేశాన్ని దోపిడీ చేస్తుంటే 200 ఏళ్ల పాటు భారతీయులు పోరాడారని, ఆ పోరాటాన్ని తన గొంతుతో శ్రావ్యంగా వినిపించేవాడు రమేశన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం బలహీనపడి, ప్రపంచ ఆధిపత్యాన్ని కోల్పోయే స్థితి వచ్చిందన్నారు. ఇదీ కమ్యూనిస్టులు చెప్పేమాట కాదు...ప్రపంచ పెట్టుబడిదారులు కూడా అంగీకరిస్తున్న విషయమన్నారు. రమేశ్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లటమే మనందరి ముందున్న కర్తవ్యమని తెలిపారు. రమేశ్‌కు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల తరపున హృదయపూర్వక నివాళులర్పించారు.రమేశ్ మరణం చాలా బాధాకరమన్నాని, అతని శక్తిసామర్థ్యాలు ప్రత్యేకమైనవని తమ్మినేని తెలిపారు. మాట్లాడటం, ప్రజల్లోకెళ్లటం...సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవటం, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయటం, స్నేహబంధాలు ఏర్పరుచుకోవటం రమేశ్‌కున్న గొప్ప లక్షణాలన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే రమేశ్‌కున్న సామర్థ్యాలను బట్టి చూస్తే జిల్లా నాయకుల్లో ఏ ఒక్కరికన్నా తక్కువ కాదన్నారు. నిర్మాణ సామర్థ్యం, దక్షత, సైద్ధాంతిక స్పష్టత ఉన్న కామ్రేడన్నారు. ఆస్థాయి ఆలోచనలు కలిగిన వారు కూడా కుటుంబం, ఆర్థిక పరిస్థితులు, ఇతర కష్టాలు, ఆరోగ్య పరిస్థితుల వల్లనో పరిమితులు పెట్టుకుంటారు. కానీ ఇవేవీ కారణాలు కాకుండానే రమేష్ తనకు తానే పరిమితి విధించుకున్నారని, ఆ సామర్థ్యాలను పార్టీకి వినియోగించకుండా దూరమయ్యారన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో ముఖ్యమైన రెండు లక్షణాలను గమనిస్తున్నామని, కొద్దిమంది పార్టీ సిద్ధాంతాన్ని, ఆశయాన్ని అర్థం చేసుకొని నమ్మి, తుదికంటా పార్టీకి కట్టుబడి పనిచేస్తారని, సిద్ధాంతం పట్ల విశ్వాసం కలిగి ఉంటారన్నారు. కానీ వారిలో ఎక్కువమందికి ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఉండటం కష్టమనీ, అదీ వాళ్లలోపమని కాదు, వాళ్లు పెరిగిన తీరు, ప్రజలతో కలిసిపోయే టాలెంట్, ప్రజల నాడిని అర్థం చేసుకొనే స్వభావంలో పరిమితులు ఉండొచ్చుఅన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని, మార్క్సిజాన్ని అర్థం చేసుకోవటం వేరు...దానికి అతీతంగా ఇవ్వాళ ఉన్న సమాజం అవసరాలను అర్థం చేసుకొని ప్రజలతో కలిసిపోవటం

మిగతా 3లో



## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో

### నానో తో తక్కువ ఖర్చు అధిక ఫలసాయం

**టీ మీడియా, సెప్టెంబర్ 06, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య శనివారం తనిఖీ చేశారు. ఎరువుల గోడౌన్ లలో ఉన్న ఎరువుల నిల్వలు, సేల్ రిజిస్టర్స్ ను పరిశీలించారు. సోసైటీలో యూరియా స్టాక్‌ను పరిశీలించారు. కోమట్లగూడెం సెల్ పాయింట్‌కు యూరియా అందిస్తామన్నారు. ఈసందర్భంగా రైతులతో డీఏవో మాట్లాడారు. నానో యూరియా పై అవగాహన కల్పించారు. నానో యూరియా తక్కువ ఖర్చు అధిక ఫలసాయం వస్తుందన్నారు. యూరియా బదులు నానో యూరియా వాడకం చేయాలని సూచించారు. నానో టెక్నాలజీ తో నత్రజని వృధాకాకుండా ఆకు ద్వారా మొక్కకాండం వరకు చేరుతుందన్నారు. నానో యూరియా లిక్విడ్‌తో పురుగు మందు కలుపుకోని పిచికారి చేసుకోవచ్చన్నారు. రైతులు ఆలోచన మారాలని నానో యూరియా పై ఉన్న అపోహలు తొలగించుకోవాలని కోరారు. రైతులకు అవసరాలకు తగినట్లు ఎరువుల సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు.



## కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు

**టీ మీడియా, సెప్టెంబర్ 06, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయులు నలుగురు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. శనివారం ఖమ్మంలో కలెక్టరేట్ లో కస్తూర్బాగాంధీ విద్యాలయాల ప్రతిభ ఆవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ వేడుకలో నూరుశాతం ఫలితాలు సాధించిన కారేపల్లి కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీసౌజన్య, ఉత్తమ ఉపాధ్యాయులుగా కే.కవిత, జీ.విజయ మమత, ఎం.విజయక్ష్మి లను అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ శాలువతో సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు.ఆర్థిక

## లావాదేవీల విషయమై వ్యక్తి ఆత్మహత్య



**టీ మీడియా, సెప్టెంబర్ 06, సింగరేణి (కారేపల్లి) :**
స్నేహితుల మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే విభేదాలు వచ్చి మనస్థాపం చెందిన గడిపర్తి శ్రీనివాస్(53) అనే వ్యక్తి పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందు, కారేపల్లి మండలాలలో సంచలనం సృష్టించింది. దీనికి సంబంధించి మృతిడి భార్య గడిపర్తి రమ పిర్యాదు ప్రకారం.. కారేపల్లి మండలం మొట్లగూడెంకు చెందిన గడిపర్తి శ్రీనివాస్ రియల్ ఎస్టేట్, కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్నారు. ఇల్లందు కు చెందిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు(డి వి సార్ )కు మధ్య రియల్ ఎస్టేట్, వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. కొంత కాలంగా ఇద్దరి మధ్య ఆర్థిక లావాదేవీల విషయమే వివాదం నడుస్తుంది. రూ.1.50 కోట్లు రావాలని గడిపర్తి శ్రీనివాసరావు తెల్పుతుండటం తో ఈ విషయమై శుక్రవారం ఖమ్మంలో బంధువుల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఆర్థిక ముగ మోస పోవటంతోపాటు పంచాయతీ లో దమ్మాలపాటి ప్రసాద్ అనే వ్యక్తి వ్యక్తిగతంగా దూషించటంతో మనస్థాపంతో శ్రీనివాసరావు స్వంత గ్రామంలో మొట్లగూడెంలోని తన చేను వద్దకు కారులో చేరుకోని పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించి భార్య గడిపర్తి రమ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బ్కెరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మణుగూరు డివిజన్ లో పర్యటించిన పీసీసీఎఫ్

**టి మీడియా, సెప్టెంబర్ 6, పినపాక ప్రతినిధి:**
రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ సి సువర్ణ శనివారం మణుగూరు ఫారెస్ట్ డివిజన్ లో పర్యటించారు. మణుగూరు సెక్షన్ లోని మనుబోతులపాడు ప్లాంటేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు చేసి, మొక్కను నాటారు. అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు నివాసం ఉండే క్వార్టర్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ భీమ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎఫ్ఓ కిష్ట గౌడ్, మణుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ మక్సూద్, ఇతర ఫారెస్ట్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు

**-రోప్ వే ఏర్పాటుతో ఖిల్లాకు శోభ**

**-పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్**

**టీ మీడియా, సెప్టెంబర్ 6,ఖమ్మం:**
ఖమ్మం జిల్లాను పర్యాటక రంగంలో ఉన్నతంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణ ప్రాంతం, జాఫర్ బావి మరింత సుందరీకరణ కోసం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు. రోప్ వే నిర్మాణ సంస్థ కు పలు సూచనలు చేశారు. కావలసిన వనరులు ఏర్పాటు చేశామని పనులు త్వరితగతిన ప్రారంభించాలని టూరిజం శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి, ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. పర్యటకులు సురక్షితంగా ఆహ్లాదకర వాతావరణంలో ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటు ఉండాలని అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు. ప్రతి కట్టడం పాత చరిత్ర ఆనవాలు పోలి ఉండేలా చూడాలన్నారు. ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు, ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ, పరిశుభ్రత, రక్షణ



చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. సాయంత్రం ఆకర్షణీయమైన లైటింగ్ తో అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు

## బుడుగు బజార్ లో మహా అన్నదాన కార్యక్రమం

**టి మీడియా, సెప్టెంబర్ 6, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండల కేంద్రంలోని బుడుగు బజార్ లో వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని రైతులు, రైతు కూలీలు, యువకులు ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని సిఐ జి అశోక్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొని ఏకదంతుడికి ధూప దీప నైవేద్యాలతో కుడుములు, ఉండ్రాళ్ళు, అటుకులు, ఎలక్కాయ, పులిహార, రకరకాల పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడిపంటలతో తులతూగాలని ప్రార్థించారు. మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు పిల్లలు పెద్దలు కుటుంబ సభ్యులతో వినాయకుడి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వినాయక చవితి పండగ నేపథ్యంలో ధన, వస్తు రూపంలో సహాయ సహకారాలు అందించిన దాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. తరువాత జరిగిన లడ్డు వేలం పాటలో కొల్లి కోటయ్య 25 వేల రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి బిక్షమయ్య, రాయల ప్రసాద్, మల్లెల నరేష్, మేడ వెంకటేశ్వరరావు, ఈదర సత్యనారాయణ, ఆర్ఆర్ వెంకన్న, రామకృష్ణ, నీలం సురేష్, తోడేటి వెంకటేశ్వర్లు, దేవ బత్తిన రామకృష్ణ, కోటి మహేష్, పాకాల పాటి సందీప్, సిలివేరు హనుమంతు, గద్దె ప్రసాద్, సభినేని వీరభద్రం,బొజ్జ ఉపేందర్, బొజ్జ కృష్ణ, గాదె శ్రీను ,మల్లెల రాము, చావా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కోసం వెళితే హెచ్ఐవి

ఘటన పై విచారణ జరిపించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అశ్వాపురం మండలానికి చెందిన ఓ వృద్ధుడు తన రోడ్డు కిడ్నీలు పాడైపోవడంతో గత కొన్ని నెలలుగా డయాలసిస్ చికిత్స చేయించుకుంటున్నారు. ఈ క్రమంలోనే వరంగల్, హైదరాబాద్లలోని హాస్పిటల్స్ లో చికిత్స తీసుకున్న అనంతరం గత ఏడు నెలలుగా మణుగూరు లోని 100 పడకల హాస్పిటల్ లో డయాలసిస్ చికిత్స తీసుకుంటున్నారు, ఇటీవల చికిత్స చేయించుకునేందుకు వచ్చిన వృద్ధుడికి రక్త పరీక్షలు నిర్వహించగా హెచ్ఐవి ఉన్నట్లుగా బయటపడింది, దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా చికిత్స చేయించుకుంటున్న ఇప్పటివరకు ఎప్పుడూ కూడా ఇలాంటి రిపోర్టు రాలేదని, ఇది కేవలం డయాలసిస్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే తన తండ్రికి హెచ్ఐవి సోకిందని వృద్ధుడి కుమార్తె ఆరోపిస్తున్నారు.ఇదే విషయంపై హాస్పిటల్లోని డాక్టర్లు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు రోగి కుటుంబ సభ్యులు, ప్రస్తుతం తన తండ్రికి హెచ్ఐవి సోకడం మూలంగా డయాలసిస్ చికిత్స అందడం లేదని, తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని రోగి కుమార్తె అంటున్నారు. ఇదే విషయమై మణుగూరు హాస్పిటల్ సూపర్డెంట్ సునీల్ కుమార్ మాట్లాడుతూ.. జరిగిన ఘటనకు సంబంధించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, పొరపాటు ఎక్కడ జరిగిందో విచారణ జరిపి అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు

## గణపతి బప్పా మోరియా

మంత్రి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ముగించుకుని గణనాథులు నిమజ్జనానికి సిద్ధం అయ్యాయని, మంత్రి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోటు పాట్లను భర్తీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకోల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి సేవలు ప్రశంసనీయం

**టి మీడియా, సెప్టెంబర్ 6, పినపాక ప్రతినిధి:**



సింగరేణి పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారిగా, సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షులుగా, పీవీ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ అందించిన సేవలు ప్రశంసనీయమని ఏరియా జిఎం దుర్గం రామచందర్ అన్నారు. ఏరియా యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక జిఎం కార్యాలయంలో నిర్వహించిన కొత్తగూడెం ఎస్టేట్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి గా బదిలీపై వెళ్తున్న పీకే ఓసి ప్రాజెక్టు అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ వీడ్కోలు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సింగరేణికే తల మానికమైన పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారిగా సుదీర్ఘకాలం పనిచేయడంతో పాటు పీకే ఓసీకి సంస్థ నిర్దేశించిన 2024, 25 వార్షిక ఉత్పత్తి లక్ష్యసాధనలో లక్ష్మీపతి గౌడ్ పాత్ర అభినందనీయమని కొనియాడారు. పీకే ఓసి ఉత్పత్తి సాధన పరంపరలో ఆయన ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారని ఉద్యోగులతో మమేకమై పనిచేశారని అభినందించారు. అనంతరం పుష్పగుచ్చం శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో అధికారులు ఏరియా టు జి ఎం బి శ్రీనివాసచారి , పి వీరభద్రరావు పిఒ కెపియుజి, ఎస్ రమేష్ డీజీఎం పర్సనల్, ఆర్ శ్రీనివాస్ ఏరియా ఇంజనీర్, ఏవివి వెంకట్రావు ఏఎస్ఓ, వి మదన్ నాయక్ డీజిఎం కే సి ఎస్ పి, శివ ప్రసాద్ డిజిఎం సివిల్, ఎం అనురాధ బిజిఎం ఫైనాన్స్, డాక్టర్ ఎం జ్యోతిర్మయి ఉప ముఖ్య వైద్యాధికారిణి, నాగ రమేష్ క్వాలిటీ, మధుసూదన్ ఏరియా వర్క్ షాప్, రామకృష్ణ స్టోర్స్, నరసింహారావు మేనేజర్ కొండాపురం భూగర్భ గని, ఇతర ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో వెల్లి విరిసిన మతసామరస్యం

**లడ్డు వేలం పాటను దక్కించుకున్న ముస్లిం వ్యాపారి**

**టీ మీడియా, సెప్టెంబర్ 6, కామేపల్లి**



:గ్రామాల్లో హిందూ పండుగలు వస్తే ముస్లింలు– ముస్లిం పండుగలు వస్తే హిందువులు ఐకమత్యంగా జరుపుకుంటారని చెప్పడానికి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిదర్శనం గా నిలిచాయి. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీలో పలుచోట్ల వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా తొమ్మిది రోజులు పాటు నిర్వహించారు.శనివారం జరిగిన లడ్డు వేలం పాటలో మూడుచోట్ల లడ్డులను అత్యధికంగా వేలం పాట పాడి లడ్డూలను దక్కించుకున్నది ఇదే గ్రామానికి చెందిన ముస్లిం వ్యాపారి షేక్ రబ్బాని పాషా...వివరాలు ఇలా ఉన్నాయి. కొమినేపల్లి గ్రామపంచాయతీ లోని డిబి సెంటర్, ముదిరాజ్ బజార్, మీసేవ సెంటర్లలో వినాయక మండపంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా శనివారం నిర్వహించిన లడ్డు వేలం పాటలలో మూడుచోట్ల ముస్లిం వ్యాపారి షేక్ రబ్బన్ పాషా అత్యధిక ధరకు వేలంపాడి లడ్డూలను దక్కించుకున్నారు. మీసేవ సెంటర్ కి చెందిన వినాయక మండపం లోని వినాయకుడి చేతులోని లడ్డూను పదివేల రూపాయలకు అందరికంటే అధికంగా పాట పాడి దక్కించుకున్నారు. అదేవిధంగా డిబి సెంటర్, ముదిరాజ్ బజార్ లడ్డుల వేలం పాటను ఆయన అత్యధిక ధరకు పాడి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రబ్బానీ పాషా మాట్లాడుతూ ప్రతి ఏడాది వినాయక మండపాల్లో జరిగే పూజ కార్యక్రమాల్లో పాల్గొంటానని ప్రతి వినాయక విగ్రహ ఏర్పాటుకు తన వంతు ఆర్థిక సాయం చేస్తానని తెలిపారు. తనకు ఇలా చేయడం అలవాటుగా మారిందని చెప్పారు. గ్రామాల్లో కులమతాలకతీతంగా అందరూ కలిసి పండగలు,శుభకార్యాలు జరుపుకోవాలని సూచించారు.



## వైద్య కేంద్రం లో పేదల వైద్యానికి అవస్థలు

**అపరిశుభ్రత కు నెలవుగా పి.హెచ్.సి అవరణం**

**టీ మీడియా, సెప్టెంబర్ 06, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు బాగున్నాయి అని చెప్పడం కష్టమే. ఇక్కడ ప్రజలు వైద్య సేవల కోస వేచి ఉండాల్సి వస్తోంది. ఓపి (ఔటుపేషంట్) మరియు ఇంజెక్షన్ల కోసం ఒకే వైద్య అధికారి అందుబాటులో ఉండడంతో పేషెంట్లు సరైన సమయంలో చికిత్స పొందలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. షుగర్ పేషంట్లుకు అవసరమైన ఇన్సులిన్ కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి మండలంలో నెలకొంది. దీనితో నిరుపేదలైన ప్రజలు ఇన్సులిన్ కొనుగోలుచేయుటకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇన్సులిన్ వాడకపోవడం వలన షుగర్ పేషెంట్లు అయినా నిరుపేదలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు సమ్మెలో పాల్గొనడం, ముఖ్యమైన వైద్య పరీక్షలు, చికిత్సల కోసం అవసరమైన సిబ్బంది అందుబాటులో లేకపోవడం మరింత సమస్యను సృష్టిస్తోంది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు కూడా అపరిశుభ్ర పరిస్తితిలో ఉన్నాయి. ఆసుపత్రి వెనుక భాగంలో ఏర్పడిన మురికిగుంటలు వళ్ళ వైద్యం కోసం వస్తున్న ప్రజలకు ఆరోగ్యానికి ప్రమాదంగా మారుతుంది. అవి కొత్త రోగాల్ని సంభవించే అవకాశాలను పెంచుతున్నాయి. అస్వచ్ఛత కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు, ఇక్కడ వచ్చే పేషెంట్లకు మరింత సాపేక్షంగా పట్ల తీవ్రత పెరుగుతాయి. జిల్లా అధికారులు స్పందించి వెంటనే ఈ ఆరోగ్య కేంద్రం సేవలను ప్రజలందరికీ చేరవేయాలనుకుంటే, తక్షణమే వైద్య సిబ్బంది కేటాయింపు, మెడికల్ సామగ్రి సరఫరా మరియు ఆసుపత్రి పరిసరాల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని పరిసరాల శుభ్రత మెరుగుపరచడం అత్యవసరంగా చేయాల్సిన అంశాలుగా మారాయి. ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తేనే, ఈ ఆరోగ్య కేంద్రం వాస్తవంగా పని చేయగలదని మండల ప్రజలు సూచిస్తున్నారు.



## ఘనంగా గణపతి ఉత్సవాలు

**కలశం శంబును దక్కించుకున్న బండారి కవితావీరేష్**

**9రోజులు పూజలు చేసిన కేతావత్ రాముకు అభినందనలు**

**నవతెలంగాణ-ఖమ్మం రూరల్**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్‌లో శ్రీ దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ వినాయకుడి నిమర్జనం వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రను నవతెలంగాణ ఉమ్మడి ఖమ్మం జిల్లా డెస్క్ ఇంచార్జి, సీనియర్ జర్నలిస్ట్ వీరేష్ ప్రారంభించారు. తొమ్మిది రోజులు పూజలు అందుకున్న అమ్మవారి కలశం శంబు మరియు స్వామి వారి పంచ, టవల్ ను కమిటీ సభ్యురాలు బండారి కవితావీరేష్ వేలంపాట నిర్వహించగా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా అందించారు. బండారి కవితావీరేష్ కుమార్తె నివేదా సత్య అందుకున్నారు. 9రోజులు పూజలు చేసిన కేతావత్ రామును అభినందించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ రాము నాయక్, వెంకటేశ్వర్లు, నిర్వాహకులు భాగ్యలక్ష్మి, కేతావత్ పద్మ, మనీషా, సుజాత, హారిక, సరిత నాగరత్నమ్మ పాల్గొన్నారు.



# వెలుగుమట్ల పార్కులో విరబూసిన స్నేహబంధం



**టి మీడియా, సెప్టెంబర్ 7,ఖమ్మం:** ఏడేళ్ల ఎడబాటు%ా% కానీ హృదయాల్లో మాత్రం నిన్నటి తరగతి గదుల జ్ఞాపకాలే! కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో చదివిన స్నేహితులు ఒకరినొకరు మరచిపోలేకపోయారు. ఇంకా జీవితంలో పూర్తిగా స్థిరపడకపోయినా, కొందరు చదువులు కొనసాగిస్తూనే ఉన్నా, మరికొందరు కొత్త ఉద్యోగాల్లో తలమునకలవుతున్నా%ా% "మన కేజీబీవీ రోజులు మళ్లీ గుర్తు చేసుకుందాం" అన్న ఆలోచనే వారిని మళ్లీ ఒకే వేదికపైకి తీసుకొచ్చింది.

**వాట్సాప్ నుంచి వెలుగుమట్ల వరకూ...**

కొన్ని చిన్ని చిన్ని సందేశాలు ఫోన్‌లో పలకరింపులు%ా% ఓ వాట్సాప్ గ్రూప్. అదే వారందరినీ ఒకే తీగలా మళ్లీ కట్టిపడేసింది. ఆ పిలుపుతో శనివారం వెలుగుమట్ల పార్కులో కలుసుకున్న కేజీబీవీ విద్యార్థినులు మళ్లీ చిన్నారుల్లా గడిపారు. జ్ఞాపకాలలో మునిగి పంచుకున్న చిన్న చిన్న సంఘటనలు, ఆటపాటలు, ఒకరిపై ఒకరు వేసుకున్న సరదా జోకులతో అందరి కళ్లల్లోనూ ఆనందం వెల్లివిరిసింది.

**గురువులకు కృతజ్ఞత**

తమ జీవితానికి మార్గదర్శకులైన గురువులను కలిసి సత్కరించడం ఆ స్నేహభావ సమ్మేళనానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. శాలువాలు కప్పి "మా ఎదుగుదల వెనుక మీ ఆశీస్సులే ప్రధాన కారణం. మీ ఋణం ఎప్పటికీ తీర్చలేం" అంటూ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. గురువుల ఆశీస్సులు ఎల్లవేళలా తమతో ఉండాలని కోరుకున్నారు.

**అరుదైన కలయిక...**

సాధారణంగా స్నేహితుల కలయికలు చాలా కాలం తరువాతే జరుగుతుంటాయి. కానీ జీవిత ప్రయాణం మొదలైన ఏడేళ్లకే తిరిగి కలుసుకోవడం, బాల్య జ్ఞాపకాలను పంచుకోవడం, గురువులకు కృతజ్ఞత తెలపడం ఖమ్మం కేజీబీవీ విద్యార్థినుల ఈ కలయిక నిజంగా ఒక అరుదైన, హృదయాన్ని తాకే ఘటనగా నిలిచింది.

## వినాయక శోభాయాత్రలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**టీ మీడియా ,సెప్టెంబర్ 6 , కామేపల్లి:**



మండలంలోని కొమ్మినేపల్లి గ్రామం కొత్త కొత్త కాలనీసెంటర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో,భారీ సెట్టింగ్ లతో గణనాథుడు కొలువై నవరాత్రి పూజలు, ఉత్సవములు జరుపుకొని శనివారం నాడు తన మాతృమూర్తి గంగమ్మ ఒడిలో నిమజ్జనం జరుపుకోవడానికి శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి. కానీ ఈరోజు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైనవాతావరణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుందని, తెలిసి తెలియక కొంతమంది అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని యువకులకు సూచించారు. రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంట లతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు. మీ అమ్మ దగ్గరకు వెళ్లి మళ్లీ రావయ్యా అని, గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు, బోడ గణేష్, గూగులోతు కిషన్ బోడ రాజు,పాడిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ బోడ గణేష్, తురక బిక్షం రాయల ఉపేందర్, తురక రవి,హరి ,యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## గేమ్ చేంజర్‌గా

జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు

వేరన్నారు. ఇవి రెండూ మిక్స్‌కానప్పుడు ప్రజానాయకులు కాలేరరని, పార్టీ నాయకులు మాత్రమే కాగలుగుతారన్నారు. ప్రజల్లో రాణింపు తెచ్చుకోవటంలో వీరిలో పరిమితులు ఉంటాయన్నారు. . 58 ఏళ్ల వయసులో సుమారు 40-45 ఏళ్లపాటు

అదేఆశయానికికట్టుబడిఉండటం,వేరేస్వార్థంలేకుండాఉండటం...అనారోగ్యంలోనూ పార్టీ గురించి ఆలోచించటం నర్రా రమేశ్‌లో ఉన్న ఉత్తమ కమ్యూనిస్టు లక్షణమని తెలిపారు. కుటుంబం ఇబ్బందులపాల్కెనా పార్టీ ఇబ్బందుల పాలుకాకూడదు అనే ఆలోచన చేసిన వారే గొప్ప కమ్యూనిస్టన్నారు. దురదృష్టవశాత్తు ఆయన శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించే ఆలోచన తను చేయలేకపోయాడన్నారు. కష్టసమయంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంటిపెట్టుకోవటం అనేది సాధారణ విషయం కాదన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమంలో నర్రా రమేశ్ కీలకంగా వ్యవహరించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు.

నర్రా రమేశ్ అంతిమయాత్ర నగరంలో ర్యాలీగా సాగింది. సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి భౌతికకాయాన్ని ప్రదర్శనగా బురహాన్‌పురంలోని ఆయన స్వగృహానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి ప్రకాశ్‌నగర్‌లోని వైకుంఠ ధామం వరకు యాత్ర సాగింది. అక్కడ రమేశ్ అంత్యక్రియలు నిర్వహించారు. నర్రా రమేశ్‌కు భార్య నాగలక్ష్మి, కుమార్తె లోహిత, కుమారుడు లిఖిత్ ఉన్నారు. ఆయన సతీమణి నాగలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. సంతాప సభలో ఈ సంతాపసభలో కార్పొరేటర్లు యర్రా గోపీ, యల్లంపల్లి వెంకట్రావ్, బి.వెంకట్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేశ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, పి.రాజారావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, దేవేంద్ర, పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు, మువ్వా శ్రీనివాసరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు సీవై పుల్లయ్య, అశోక్, డాక్టర్ చీకటి భారవి తదితరులు పాల్గొన్నారు.



## మధిర వైరా మార్గంలో -తూతూ మంత్రంగా ప్యాచ్ వర్క్‌లు

**టీ మీడియా, సెప్టెంబర్ 6,మధిర:** మధిర - వైరా రోడ్డు మార్గంలో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఆర్ అండ్ బి అధికారులు తూతూ మంత్రంగా రోడ్డుపై ప్యాచ్ వర్క్‌లు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నియోజవర్గ కేంద్రానికి ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే భట్టి పర్యటన ఉన్నప్పుడల్లా మరమ్మతులు చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ మరమ్మతులు కూడా ఆర్ అండ్ బి అధికారులు వేరే చోట నుంచి గ్రావెల్ కానీ రెడీమిక్స్ ద్వారా కాకుండా రోడ్డు పక్కన ఉన్న మట్టిని తవ్వి గుంటల్లో పోసి చేతులు దులుపుకుంటున్నారని మండిపడుతున్నారు. అంతేకాకుండా తాత్కాలికంగా చేసిన మరమ్మతులకు కాంట్రాక్టర్లు అక్రమంగా బిల్లులు చేసుకుంటున్నరని స్థానికులు ఆరోపించారు.ప్రతిసారి ఇదేవిధంగా పనులు చేస్తున్న ఆర్ అండ్ బి అధికారులు పూర్తిస్థాయి ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో వర్షాలు వచ్చినప్పుడు ఆ తవ్వినచోట నీళ్లు నిలిచి పాదచారులు, వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆర్ అండ్ బి అధికారుల తీరుతో రోడ్లు బాగు అటుంచి రోడ్ల పక్కన సైతం గుంతలమయం అవుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో పనిచేసే గుంతల నుంచి విముక్తి కల్పించాల్సిందిగా కోరుతున్నారు.